ఘనంగా రంజాన్ వేడుకలు

పాలకోడేరు మండల గరగపర్రు మసీదులో అలింగనం చేసుకుంటున్న ముస్లిం సోదరులు

6లో

'సహకారం'.. సందిగ్ధం..!

సహకార సంఘాల ఎన్నికలపై వీడని ఉత్కంఠ
ఏలూరు జిల్లాలో 159,
పశ్చిమలో 122 సంఘాలు
జూన్‌తో ముగియనున్న ప్రత్యేక అధికారుల పాలన
ఎన్నికల ఏర్పాట్లపై ఎక్కడా కానరాని అడుగులు
కంప్యూటరీకరణలో అనేక సమస్యలు
8 ఏళ్లుగా ఎన్నికలు లేక కూనరిల్లుతున్న సహకార వ్యవస్థ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఎనిమిదేళ్లుగా ఎన్నికలు నిర్వహించకపోవడంతో సహకార వ్యవస్థ కూనరిల్లుతోంది. ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాల పాలన తీసుకురావాలని జనం కోరుతున్నప్పటికీ పాలకులు పట్టించుకోని పరిస్థితి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహిస్తారని అంతా భావించినప్పటికీ ప్రత్యేక అధికారుల పాలనతోనే ముందుకు సాగుతోంది. దీంతో సహకార సంఘాల ఎన్నికలపై సందిగ్ధత ఏర్పడింది. ఏలూరు జిల్లాలో 159, పశ్చిమలో 122 మొత్తం 281 సహకార సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాల్లో వేలాది మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. 2013 జనవరిలో అప్పటి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం సహకార సంఘాల ఎన్నికలను నిర్వహించింది. 2018 జనవరితో పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. మరో ఏడాదిలో ఎన్నికలు ఉండటంతో అప్పట్లో టిడిపి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా ఆ పాలకవర్గాల పదవీకాలం పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. 2019 జులై వరకూ ఏడాదిన్నరపాటు పాలకవర్గాలు కొనసాగాయి. 2019 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. సహకార సంఘాల ఎన్నికలను నిర్వహిస్తుందని అంతా భావించారు. అందుకు విరుద్ధంగా త్రిసభ్య కమిటీలను నియమించింది. ఒకరు ఛైర్మన్, ఇద్దరు సభ్యులుగా ఈ కమిటీలను ఏర్పాటు చేసింది. దీంతో దాదాపు ఎనిమిదేళ్లుగా సహకార సంఘాలకు ఎన్నికలు లేకుండాపోయాయి. 2024 జూన్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. త్రిసభ్య కమిటీలను రద్దు చేసి ప్రత్యేక అధికారులను నియమించింది. అదే ఏడాది డిసెంబర్‌లో సహకార సంఘాల ఎన్నికలను నిర్వహిస్తామని ప్రభుత్వం సంకేతాలు ఇచ్చింది. డిసెంబర్‌లో మరోసారి ప్రత్యేక అధికారుల పాలనను పొడిగించింది. దీంతో ఎన్నికల ప్రక్రియపై సందిగ్ధత నెలకొంది.

జూన్‌లోనైనా ఎన్నికలు నిర్వహిస్తారా..!

వచ్చే జూన్‌కు సహకార సంఘాల్లో ప్రత్యేక అధికారుల పాలన గడువు ముగుస్తోంది. ఎన్నికలు నిర్వహిస్తారా.. లేక మళ్లీ అధికారుల పాలన పొడిగిస్తారా అనే సందేహాలు అలముకున్నాయి. అందుకు అనేక కారణాలు కన్పిస్తున్నాయి. సహకార సంఘాల్లో కంప్యూటరీకరణ పూర్తిచేసి ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెబుతున్నారు. ఇప్పటి వరకూ 50 శాతం మాత్రమే కంప్యూటరీకరణ ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. కంప్యూటరీకరణ ప్రక్రియలో అనేక సమస్యల కారణంగా ముందుకు సాగని పరిస్థితి ఉంది. సహకార సంఘాల్లో నిర్వహించే అనేక లావాదేవీల అంశాలకు సంబంధించిన కాలమ్స్ సాఫ్ట్‌వేర్‌లో లేకపోవడం, సిబ్బందికి సరిగా శిక్షణ ఇవ్వకపోవడం వంటి అనేక కారణాలు ఉన్నాయి. ఏప్రిల్ నెలాఖరుకు కంప్యూటరీకరణ పూర్తయితేనే సహకార సంఘాల ఎన్నికలు జరిగే అవకాశం ఉంటుంది. జూన్‌లో సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలంటే ఇప్పటి నుంచే అందుకు సంబంధించిన ముందస్తు ప్రక్రియ ప్రారంభించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకూ అటువైపుగా ఎటువంటి ప్రయత్నమూ కన్పించడం లేదు. దీంతో సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారిపోయింది. ప్రజాప్రతినిధులు లేకపోవడంతో సహకార సంఘాల్లో ఇచ్చే రైతునేస్తం వంటి రుణాలు ఆలస్యమవుతున్నాయని రైతుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సహకార సంఘాల నుంచి డిసిసిబికి ఫైలు చేరిన తర్వాత ముందుకు కదలడం లేదంటూ రైతుల్లో అసంతృప్తి నెలకొంది. ప్రజాప్రతినిధులు ఉంటే రైతులు నేరుగా మాట్లాడుకునే అవకాశం ఉండేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అంతేకాకుండా ప్రతి సహకార సంఘానికీ 12 మంది సభ్యులు ఉంటారు. ఎస్‌టి కోటా ఉన్నచోట 13 మంది వరకూ ఉంటారు. సహకార సంఘాల ఎన్నికలు జరిగితే దాదాపు 3,500 పదవులు భర్తీ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే సహకార పదవులపై టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఎన్నో ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఏవిధంగా ముందుకు సాగుతుందో వేచిచూడాల్సిందే.

జాతరలో వివాదం

బాలుని హత్య

ప్రజాశక్తి - వీరవాసరం

కాసాని రాజేష్ (ఫైల్‌ఫోటో)

నందమూరుగరువులో ఈ నెల 30న జరిగిన కోట సత్తెమ్మ జాతరలో చోటుచేసుకున్న వివాదం ఒక బాలుని హత్యకు దారితీసింది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. నందమూరుగరువులో ప్రతియేటా ఉగాది నాడు కోట సత్తెమ్మ అమ్మవారి జాతర నిర్వహిస్తూంటారు. ఎప్పటిలానే ఈ సంవత్సరం కూడా జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం గ్రామంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో కొండ చిలువను ఆడించే కార్యక్రమం కూడా ఉంది. ఈ కార్యక్రమం ఎక్కువ మంది బాలురను ఆకర్షించడంతో పెద్దసంఖ్యలో అక్కడ బాలురు గుమిగూడారు. ఈ క్రమంలో తోపులాట చోటుచేసుకుని వివాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో కాసాని రాజేష్ (16)పై మేకల సతీష్ దాడి చేశాడు. స్థానికులు సర్దిచెప్పడంతో ఈ వివాదాన్ని పెద్దల వద్ద సర్దుబాటు చేసుకోవాలని ఎవరికి వారు వెనుదిరిగారు. ఈ క్రమంలో రాజేష్ పెద్దలకు విషయం చెప్పి ఇంటికి తిరిగొస్తుండగా మార్గమధ్యంలో మరోసారి రాజేష్‌పై మేకల సతీష్ దాడి చేసినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తీవ్ర గాయాలతో ఇంటికి చేరిన రాజేష్‌ను తీసుకుని అతని తల్లి దుర్గ వెంటనే వీరవాసరం పోలీసులను ఆశ్రయించింది. బాలుని పరిస్థితిని గమనించిన ఎస్ఐ రాజకుమార్ వెంటనే చికిత్స నిమిత్తం భీమవరం ప్రభుత్వాసుపత్రికి పంపారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి పరిస్థితి విషమించి రాజేష్ మృతి చెందాడు. కుల అహంకారంతోనే దాడి చేసి రాజేష్‌ను హత్య చేశారంటూ మృతుని కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుడు ఒక దుకాణంలో పని చేస్తున్నట్లు సమాచారం. మృతుని తల్లిదండ్రులు కాసాని సత్యనారాయణ, దుర్గ కూలి పని చేసుకుని జీవిస్తుంటారు. మృతుని తల్లి దుర్గ ఫిర్యాదు మేరకు మేకల సతీష్, మేకల రాహుల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.

స్వల్ప ఉద్రిక్తత

బాలుడు మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం సోమవారం సాయంత్రం నందమూరి గరువు తీసుకొచ్చారు. మృతదేహం వెంట పెద్దసంఖ్యలో గౌడ, శెట్టిబలిజ నాయకులు తరలొచ్చి హత్యను ఖండించారు. ఈ సందర్భంగా బాలుడు మృతికి కారణమైన వారి ఇంటి వద్ద కొద్దిసేపు ఆందోళనకు దిగారు. పోలీసులు వారికి సర్దిచెప్పడంతో వారు అక్కడి నుంచి వెనుదిరిగారు. అనంతరం బాలుని అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలో ఎటువంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు.

వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి - ఆకివీడు



ఆకివీడులో ముస్లిములకు సంఘీభావం తెలుపుతున్న ప్రజాసంఘాల కార్యకర్తలు

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలో మసీదుల వద్ద ప్రజాసంఘాల కార్యకర్తలు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా నాయకులు బి.రాంబాబు, సిఐటియు మండల అధ్యక్షులు పెంకి అప్పారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ బోర్డుకు తూట్లు పొడుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పెంకి విజయ్‌కుమార్, బత్తిలి అప్పారావు, జి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు సిటీ: కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా చేపట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ సోమవారం స్థానిక తంగెళ్లమూడి వంతెన వద్ద ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి జాతీయ జెండా చేపట్టి నిరసన తెలిపారు. రంజాన్ నమాజ్ అనంతరం మసీదుల నుండి ర్యాలీగా బయలుదేరి వంతెన వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు ఎమ్‌డి.ఇస్మాయిల్ షరీఫ్, ఇలియాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా నడుచుకుంటుందన్నారు. ముస్లింల వక్ఫ్ బోర్డులో ముస్లిమేతర్లకు స్థానం కల్పించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సిఎం చంద్రబాబు అసెంబ్లీలో తీర్మానం చేయించి కేంద్రానికి పంపాలన్నారు. లేనిపక్షంలో కూటమిలో ఉన్న పార్టీలన్నీ ముస్లిములకు ద్రోహం చేసినట్లేనని అన్నారు.

ఏలూరులో..

భీమడోలు: వక్ఫ్ బిల్లుపై కేంద్ర సవరణకు నిరసనగా భీమడోలులో ముస్లింలు సోమవారం శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం రంజాన్ కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

నూజివీడు టౌన్: వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ముస్లిం సోదరులు సోమవారం చేతికి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని ఈద్గా మైదానంలో రంజాన్ సందర్భంగా ఈ నిరసన చేపట్టారు. కేంద్రం నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

పెనుమంట్ర : మార్టేరు సెంటర్లో నిరసన తెలుపుతున్న నేతలు

ప్రజాశక్తి - పెనుమంట్ర

పాస్టర్ ప్రవీణ్ మృతి కేసును నిష్పక్షపాతంగా విచారించాలని కోరుతూ నియోజకవర్గ పాస్టర్స్ జెఎసి ఆధ్వర్యాన సోమవారం సాయంత్రం మార్టేరు సెంటర్‌లో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. దీనికి పలు ప్రజాసంఘాల నేతలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శర్మ, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కేతా పద్మజ, దళిత సంఘాల నేతలు నన్నేటి పుష్పరాజ్, డాక్టర్ ఉన్నమట్ల మునిబాబు, పాస్టర్ బొడ్డు డేవిడ్‌రాజు, తిమోతి రాజు, పాలపర్తి రాజబాబు, గెడ్డం శామ్యూల్‌జాన్సన్, కోటే శామ్యూల్‌రాజు, చిట్టిబాబు, మోజెస్, ఏసురత్నం, చవ్వాకుల భరత్ కుమార్, గుత్తుల సాల్మన్ దొర రాజు, బాలు ప్రదీప్, డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆచంట: పాస్టర్ ప్రవీణ్ మృతిపై ప్రభుత్వం చిత్తశుద్ధితో నిజాయతీగా విచారణ జరిపించాలని వల్లూరు యునైటెడ్ పాస్టర్స్ సొసైటీ సభ్యులు జోగి వెంకట సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం యునైటెడ్ పాస్టర్స్ సొసైటీ ఆధ్వర్యంలో వల్లూరులో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాస్టర్స్ పాల్గొన్నారు.

భీమవరం టౌన్: పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని వెంప శ్రీరామపురం గ్రామాల దళితులు, క్రైస్తవ సంఘాలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం రాత్రి ప్రవీణ్ పగడాల మృతిని నిరసిస్తూ వెంప పెద్దపేట అంబేద్కర్ విగ్రహం నుంచి బస్టాండ్ సెంటర్ వరకూ క్యాండిల్స్‌తో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఇంజేటి శ్రీనివాస్ మద్దతు తెలిపారు. పాస్టర్ వర్ధనపు లాభాను ప్రసన్న కుమార్ డెలిగేట్లు టి.విజయబాబు బి.భాగ్యానందం, బి.సునీల్, పి.చిట్టిబాబు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర వ్యాప్తంగా దళితులు, క్రైస్తవులు, మైనార్టీలపై దాడులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రవీణ్ పగడాల మృతిపై ప్రజలు అనేక అనుమానాలతో ఉన్నారని, సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. అనంతరం కొద్దిసేపు మౌనం వహించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇంజేటి జయమణి, ఇంజేటి ప్రభాకర్‌రావు. బల్ల సుబ్బారావు, కడిమి పాల్ రాజు, పట్టే చిరంజీవి పాల్గొన్నారు.

ఆచంటలో..

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

2న కలెక్టరేట్ వద్ద నిరసన - ఫ్యాప్టో జిల్లా సన్నాహక సమావేశంలో ఛైర్మన్ విజయరామరాజు

ప్రజాశక్తి - భీమవరం

ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఏళ్ల తరబడి అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, ప్రభుత్వాలు మారుతున్నా కనీసం పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని, తక్షణం సమస్యలు పరిష్కరించాలని ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ పిఎస్.విజయరామరాజు డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సోమవారం ఫ్యాప్టో జిల్లా సన్నాహక సమావేశం ఛైర్మన్ విజయరామరాజు అధ్యక్షతన జరిగింది. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ఈ నెల రెండో తేదీన మూడు గంటలకు భీమవరం కలెక్టరేట్ వద్ద నిరసన తెలపాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా విజయరామరాజు మాట్లాడుతూ వెంటనే 12వ పిఆర్‌సి ఛైర్మన్‌ను నియమించాలన్నారు. 30 శాతం ఐఆర్ ప్రకటించాలని కోరారు. 11వ పిఆర్‌సి పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ జిఒను అనుసరించి 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులను, ఇతర ఉద్యోగులు దాదాపు 11 వేల మందిని వెంటనే పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ జి.ప్రకాష్, కో ఛైర్మన్లు పిఆర్‌విఎస్.సాయివర్మ, ఎన్.శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సెక్రటరీ జనరల్ పివిఎస్ఎస్‌బి.రమణరావు, కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, యుటిఎఫ్ నాయకులు జి.రామకృష్ణంరాజు, కెఎస్.రామకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

అభివాదం తెలియజేస్తున్న ఫ్యాప్టో నేతలు



మంత్రి రామానాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్న శ్రీనివాస్

లస్కర్లకు పెండింగ్ జీతాలు జమ

600 మందికి రూ.6.50 కోట్లు విడుదల

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

గోదావరి డెల్టా పరిధిలో పంట కాల్వల ద్వారా సాగునీరు అందించే లస్కర్లకు ప్రభుత్వం ఉగాదిని పురస్కరించుకుని పది నెలల పెండింగ్ జీతాలను విడుదల చేసింది. లస్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పెండింగ్ జీతాలు జమ య్యేలా చేయడంలో ఇరిగేషన్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ కృషి ఫలించిందని లస్కర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తూర్పు, పశ్చిమగోదావరి డెల్టాల పరిధిలో ధవళేశ్వరం సాగునీటి ప్రాజెక్టు ద్వారా సాగునీరు సరఫరా జరుగుతోంది. ఈ సాగునీటి సరఫరాలో లస్కర్లది కీలక పాత్ర. రెండు జిల్లాల డెల్టా పరిధిలో దాదాపు 600 మంది లస్కర్లు పని చేస్తున్నారు. లస్కర్లకు గత ప్రభుత్వం దాదాపు పది నెలల బకాయిలను పెండింగ్ పెట్టింది. లస్కర్లకు నెలకు రూ.10,500 చొప్పున జీతం చెల్లిస్తున్నారు. జీతాలు పెంచాలని లస్కర్లు ఎప్పటి నుంచో ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గత ప్రభుత్వం జీతాల పెంపును పక్కన పెట్టడమే కాకుండా సమయానికి జీతాలు కూడా ఇవ్వకపోవడంతో అప్పట్లో లస్కర్లు సిఎం, మంత్రులు, అధికారులను కలిసి వినతిపత్రాలు ఇచ్చారు. అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జలవనరుల శాఖ మంత్రిగా నిమ్మల రామానాయుడు బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఇరిగేషన్ ఉద్యోగుల సంఘం నాయకుడు శ్రీనివాస్ లస్కర్ల సమస్యను మంత్రి రామానాయుడి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం ఉగాది రోజున పది నెలల జీతాలకు సంబంధించి రూ.6.50 కోట్లను ఏజెన్సీకి జమ చేసింది. లస్కర్లకు పెండింగ్ జీతాల బకాయి విడుదల చేయడంతో మంత్రి రామా నాయుడుని ఇరిగేషన్ ఉద్యోగుల సంఘం నేత శ్రీనివాస్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఎనిమిది నెలల బకాయిలు విడుదల కావాల్సి ఉంది. త్వరలోనే అవి కూడా విడుదల చేసే అవకాశం ఉందని లస్కర్లు చెబుతున్నారు.

రైతాంగానికి పూర్వ వైభవం తీసుకొస్తాం

రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు - రూ.1.15 కోట్లతో పలు పనులకు శంకుస్థాపనలు

ప్రజాశక్తి - యలమంచిలి

గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలతోపాటు రైతులను, వ్యవసాయ శాఖను గాలికొదిలేశారని, కూటమి ప్రభుత్వంలో రైతాంగానికి పూర్వ వైభవం తీసుకొస్తున్నామని మంత్రి రామానాయుడు అన్నారు. సోమవారం యలమంచిలి మండలంలోని అడవిపాలెం, మేడపాడు గ్రామాల్లో మొత్తం నాలుగు పనులకు భూమి పూజలు, శంకుస్థాపన మంత్రి రామానాయుడు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు పంటలు పండించుకునేందుకు, పండిన పంట ఇంటికి తీసుకెళ్లేందుకు ఈ పనులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గత ఐదేళ్ల పాలనలో సాగునీటి వ్యవస్థను, రైతులను గాలికొదిలేసి, వ్యవసాయ శాఖను మూతవేశారని అన్నారు. పంట కాలువలు, మురుగు కాలువల్లో ఒక తట్ట మట్టి, పూడికతీత పనులు నోచుకోలేదని, వ్యవసాయం, రైతులను గాలికొదిలేశారని అన్నారు. లాకులు, షట్టర్లు, డోర్లు, రోప్స్ వంటి వాటికి మరమ్మతుల మాట అటుంచి కనీసం గ్రీజు వంటి మెయింటినెన్స్ కూడా చేయలేకపోయారని అన్నారు. చంద్రబాబు సాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టి రైతాంగానికి మేలు జరిగే పనులను చేపడుతున్నామని, రానున్న రోజుల్లో రైతులకు మంచిరోజులు రాబోతున్నాయని అన్నారు. లస్కర్లకు జీతాలు ఎగ్గొడితే చంద్రబాబు జీతాలు ఇచ్చి ఆదుకుని, వారి ఉద్యోగాలకు భద్రత, భరోసా కల్పించారని అన్నారు. రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేయగా నేడు చంద్రబాబు అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు అందజేయనున్నారని అన్నారు. గత ప్రభుత్వ విధ్వంసం నుంచి నేడు కాలువల డ్రెయిన్లలో పూడికైతే తొలగింపు మెయింటినెన్స్ వంటి పనులతో వ్యవసాయాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. రైతులకు చెల్లించాల్సిన రూ.1674 కోట్ల బకాయిలు ఎగ్గొడితే చంద్రబాబు చెల్లించి, రైతులను ఆదుకున్నామని అన్నారు. చంద్రబాబు సమాజంలో మార్పు,పేదరిక నిర్మూలన కోసమే పి 4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్, గ్రామ సర్పంచి గంటా శాంతకుమారి, నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు, బోనం నాని, మాత రత్నరాజు, ఆరిమిల్లి రామశ్రీనివాస్, కొడవటి వరబాబు, ఉన్నమట్ల ప్రేమ్‌కుమార్, చల్లా నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి నిమ్మల

మాట్లాడుతున్న ఎంఎల్ఎ రాధాకృష్ణ

వివేకానంద అదనపు భవనం ప్రారంభం

ప్రజాశక్తి - తణుకు రూరల్

దువ్వ గ్రామంలో వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ అదనపు అంతస్తును రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్, తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ సోమవారం ప్రారంభించారు. లక్ష్మీ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పోటీలను దువ్వ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్కూల్‌లో నూతనంగా నిర్మించిన ఫ్లోర్‌ను మంత్రి దుర్గేష్, ఎంఎల్ఎ రాధాకృష్ణ ప్రారంభించారు. పిల్లల మేధాశక్తిని పెంచే చెస్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ గరగ కామేష్, ప్రిన్సిపల్ రజిని, కూటమి నాయకులు, స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉదయగిరికి బస్సు సర్వీసు

ప్రజాశక్తి - నరసాపురం

నరసాపురం డిపో నుంచి ఉదయగిరికి ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త బస్సు సర్వీస్ నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఎస్.సుబ్బన్నరెడ్డి తెలిపారు. ఏప్రిల్ 1 తేదీ సాయంత్రం 4.15 నిమిషాలకు బస్సు ప్రారంభిస్తామన్నారు. ఈ బస్సు పాలకొల్లు, భీమవరం, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, కనిగిరి, పామూరు మీదుగా ఉదయగిరి చేరుకుంటుం దన్నారు. రిజర్వేషన్ సదుపాయం ఉందని, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సూర్యప్రకాశరావు మృతి తీరనిలోటు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బలరాం

ప్రజాశక్తి - భీమవరం

సిపిఎం సీనియర్ సభ్యులు పులకుర్తి సూర్యప్రకాశరావు మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం అన్నారు. సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్, నాయకులు బి.వాసుదేవరావు, బి.సత్యనారాయణ, ఎం.ఆంజనేయులుతో కలిసి సూర్య ప్రకాశ్‌రావు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశ్ రావు మృతికి సంతాపం తెలిపి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ వేండ్ర కాలువ గట్టు ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారం కోసం పోరాటంలో కూడా సూర్య ప్రకాశ్ రావు నిర్విరామంగా పోరాటం చేశారని, ఉద్యమంలో అనేక పోరాటాల్లో పాల్గొన్నారని, ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా పార్టీ ద్వారా పరిష్కారం చేయడానికి కృషి చేసేవారని గుర్తు చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గోపాలన్ మాట్లాడుతూ ఇటీవల నీటి కాలుష్యం, వాయు కాలుష్యం వల్ల ప్రజల్లో కేన్సర్ అధికంగా వస్తున్నదని, భీమవరంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో కేన్సర్ రోగులకు ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

రెడ్ బుక్ పాలన పేరిట అరాచకాలు

మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల కాలంలో రెడ్ బుక్ పాలన పేరిట అరాచకాలు సృష్టిస్తున్నారని మాజీ ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. సోమవారం వైసిపి క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను డి గ్రేడ్ చేస్తూ పౌర హక్కులను అణగదొక్కే ప్రయత్నం చేస్తోందన్నారు. పోలీస్ వ్యవస్థ ద్వారా అరాచకాలు సృష్టించడానికి చూస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఉగాది నుంచి ప్రారంభిస్తామని నమ్మబలికి ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. విద్యుత్ ఛార్జీలు అగ్గిపెట్టె వంటి నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించలేదని ప్రజలకు చెప్పారన్నారు. పవన్ తీరు రోజుకో వేషం రోజుకో నాటకంలా ఉంటున్నారని, ప్రజలు అంతా గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కె.ధర్మరాజు, వైసిపి నాయకులు కర్రి భాస్కరరావు, ఎఎంసి మాజీ ఛైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ పాల్గొన్నారు.

కాపుల సమస్యలు పరిష్కరించాలని కొత్తపల్లికి వినతి

ప్రజాశక్తి - నరసాపురం

మండలంలోని వైఎస్‌పాలెం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, కాపు సంఘం మండల మాజీ అధ్యక్షులు కూనసాని రెడ్డి వీర వెంకట విజయ రంగారావు సోమవారం రాష్ట్ర కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడును ఆయన నివాసంలో కలిశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడడంలో కాపు సామాజిక వర్గం ప్రధాన పాత్ర పోషించిందని తెలిపారు. రాష్ట్రంలో కాపు సామాజిక వర్గం ఆర్థికంగా వెనుకబడి ఉందని, కాపు కార్పొరేషన్ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాలు ఇప్పించి ఆదుకోవాలని కోరుతూ కొత్తపల్లికి వినతి పత్రం సమర్పించారు. పేద కాపుల ఉన్నత విద్యకు కాపు కార్పొరేషన్ ద్వారా లోన్లు అందించాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన వారికి పింఛను ఇప్పించేందుకు కృషి చేయాలన్నారు. నరసాపురంలో కాపు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని రంగారావు కోరారు.

ఆడియో విజువల్ సూపర్‌వైజర్‌గా శ్రీనివాస్ నెప్రూ

ప్రజాశక్తి - భీమవరం

జిల్లా సమాచార శాఖ భీమవరం కార్యాలయంలో పబ్లిసిటీ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సిహెచ్.శ్రీనివాస నెప్రూకు ఆడియో విజువల్ సూపర్‌వైజర్‌గా ఉద్యోగోన్నతి లభించింది. విజయవాడ సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుల ఉత్తర్వులు జారీ చేశారు. ఏలూరు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయానికి బదిలీ చేశారు. భీమవరం కార్యాలయం నుంచి విధుల నుంచి బదిలీ అయిన

శ్రీనివాస్ నెప్రూను అభినందిస్తున్న దృశ్యం

నెప్రూను డిపిఆర్ఒ టి.నాగేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాస్ నెప్రూను సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. శ్రీనివాస్ నెప్రూ ఆడియో విజువల్ సూపర్‌వైజర్‌గా ఉద్యోగోన్నతి పొందడం పట్ల ఎపిఆర్ కె.సత్యనారాయణరాజు, రికార్డ్ అసిస్టెంట్ డి.సోమరాజు, ఫొటోగ్రాఫర్ పివై.రత్నాకర్, సిబ్బంది పి.వీరభద్రం, జె.రాజేష్‌బాబు అభినందనలు తెలిపారు.

మే 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - తణుకు

పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ మే 20న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని తణుకు ఎపి సీడ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కోనాల భీమారావు పిలుపునిచ్చారు. సోమవారం తణుకు వంక సత్యనారాయణ సురాజ్యభవనం వద్ద ఎపి సీడ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశం కోనాల భీమారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులను కట్టు బానిసలను చేయడమే కాకుండా జీవించే హక్కును హరించి వేస్తున్నాయన్నారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతానికి అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎపి సీడ్స్ హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సావారపు దేవి, పిండి సత్యవతి, వలవల అరుణకుమారి, పట్టపు కృష్ణవేణి పాల్గొన్నారు.

చంద్రబాబువి కుంటి సాకులు

జెడ్‌పిటిసి గౌరీ సుభాషిణి

ప్రజాశక్తి - పెనుమంట్ర

ముఖ్యమంత్రి చంద్రబాబు నిరుద్యోగులను మళ్లీ మోసం చేస్తున్నారని జెడ్‌పిటిసి కర్రి గౌరీ సుభాషిణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబు మాటపై నిలబడరు అన్న విషయం ఈ ఏడాది పాలనలో మరోసారి రుజువైందని, పెట్టిన మొదటి సంతకం మెగా డిఎస్‌సినే అని కుంటిసాకులు చెబుతూ దాన్ని అటకెక్కించారని విమర్శించారు. బాబు మాయమాటలు నమ్మి ఓట్లు వేసిన నిరుద్యోగులు ఇప్పుడు ఆర్థికంగా, మానసికంగా నలిగిపోతున్నారని తెలిపారు. ఉచిత బస్సు ఊసే లేకుండా పోయిందని తెలిపారు.

చంద్రబాబు ప్రకటనపై హర్షం

ప్రజాశక్తి - నరసాపురం

రాష్ట్రంలో బేడ, బుడగ కులస్తులను ఎస్‌సి జాబితాలో చేరుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బేడ, బుడగ సంఘం జిల్లా అధ్యక్షులు ఇంగువ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్‌ను ఘనంగా సత్కరించారు. బేడ, బుడగ కులస్తులను ఎస్‌సి జాబితాలో చేర్చడంపై ప్రకటన పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేడ, బుడగ సంఘం సభ్యులు కుమారి జయరాజు, టేకు నర్సింహస్వామి, ప్రసాదం దుర్గారావు పాల్గొన్నారు.

విలేకరి వెంకట్ మృతికి సంతాపం

ప్రజాశక్తి - ఆకివీడు

ఉండి నియోజకవర్గం టివి ఛానల్ రిపోర్టర్ వెంకట్ ఆకస్మిక మృతి పట్ల పలువురు విలేకరులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంకట్ అనారోగ్యంతో విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఆయన మృతి పట్ల కుటుంబానికి పాత్రికేయులు సానుభూతి తెలిపారు.

ఉండి : ఎన్‌టివి రిపోర్టర్ ఆకుల వెంకట్ (42) అనారోగ్యంతో విజయవాడలోని మణిపాల్ హాస్పిటల్‌లో మృతి చెందడం పట్ల పలువురు నాయకులు, విలేకరులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి ఆయన వెంకట్ భౌతికకాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉండి ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడారు. అతి చిన్న వయసులోనే మృతి చెందడం ప్రెస్‌క్లబ్‌కు తీరని లోటు అని తెలిపారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

ఘనంగా రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి - తణుకు

రాష్ట్రంలో ముస్లిముల అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కట్టుబడి ఉన్నారని తణుకు నియోజకవర్గ ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని తణుకు, పాతవూరులోని కొమ్మాయిచెరువు గట్టు వద్ద నున్న ఈద్గా మసీద్‌లో ముస్లిం సోదరులతో కలిసి రాధాకృష్ణ నమాజ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ సమాజంలో మంచిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మనల్ని మనం తిరిగి కొత్తదనంతో నింపుకోవాలన్నారు. ముస్లిం, మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ముస్లిముల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తణుకులో రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ

గణపవరం: గణపవరంలో సోమవారం రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మశీదు వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రార్థనలు చేశారు. పెద్ద గురువు ఆర్మాన్ అన్సారి, చిన్నగురువు ఫరఖ్‌ఆలీ, మతవాలి మహమ్మద్ ఇస్మాయిల్ జాని పాల్గొన్నారు.

ఆచంట : ముస్లిం సోదరులు తోటి వారితో స్నేహ సంబంధాలు పెంచుకోవాలని ఆచంట వేమవరం మతపెద్ద షేక్ తాజుద్దీన్ అన్నారు. రంజాన్ పండుగను మండలంలోని ఆచంట, కొడమంచిలి, ఆచంట వేమవరం, వల్లూరు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచంట వేమవరంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మండలంలోని టిడిపి, వైసిపి, జనసేన సిపిఎం నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

పెనుమంట్ర : రంజాన్ సందర్భంగా ఈద్ ముబారక్ వేడుకలు మండలంలోని మార్టేరు జామియా నూర్ మసీద్‌లో ముస్లిముల గురువైన అబ్దుల్లా ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. నమాజులో ముస్లింలందరూ ఎంతో సంతోషంగా పాల్గొన్నారు. అలాగే జామియా నూర్ మసీద్‌లో పోగొట్టు తాత సాహెబ్ సన్స్, కమిటీ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్లా సుభాని, ముస్లిం సోదరులందరికీ రంజాన్ తోఫా అందజేశారు.

మొగల్తూరు : ముస్లిం సోదరులు మొగల్తూరులో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాత గురువు షహబాజీ ఆధ్వర్యంలో దయాల్ దాస్ పేటలో ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామంలో ప్రదర్శన చేశారు. కార్యక్రమాల్లో జమాత అధ్యక్షులు మహబూబ్ అలీ, కార్యదర్శి బాబాజీ, కోశాధికారి షరీఫ్, నూర్జాన్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : పట్టణంలో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రైస్తవులు, హిందువులు, ముస్లిం సోదరులకు రంజాన్ ఈద్ ముబారక్ తెలిపారు. పట్టణంలోని పెద్ద మసీదు, చిన్న మసీదు, విక్టర్స్ కాలనీ మసిద్లలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

పెనుగొండ : సోమవారం రంజాన్ సందర్భంగా ముస్లిములు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముందుగా పేదలకు నగదు, బియ్యం సాయం చేశారు. ఈ సందర్భంగా షేక్ పాదుషా మాట్లాడారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

పాలకోడేరు : రంజాన్ దాతృత్వానికి ప్రతీక అని గరగపర్రు ఎంపిటిసి, ముస్లిం పెద్ద షేక్ పాప సాహెబ్ అన్నారు. గరగపర్రులో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో రంజాన్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మతాలకతీతంగా గ్రామ పెద్దలను ఆహ్వానించి ఇఫ్తార్ విందుకు ఆహ్వానించి వారి పర మతం పై ఉన్న ప్రేమను చాటారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడారు. షేక్ పాప సాహెబ్, షేక్ అబ్దుల్లా, షేక్ లాలాసాహెబ్, షేక్ బాషా, షేక్ మీరావాలి, వలీ ఖాన్, సిద్ధిక్, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

నరసాపురం : ముస్లిం సోదరులు ఎంతో ఘనంగా జరుపుకునే రంజాన్ పండుగ ప్రార్థనలు సోమవారం పట్టణంలోని మిషన్ హైస్కూల్ రోడ్డులోని ఈద్గాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ అల్లా దీవెనలతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

పెనుమంట్రలో..

గ్రామ అవసరాలకు వాటర్ ట్యాంక్ బహూకరణ

మంతెన వెంకట ప్రహ్లాదరాజు ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ యోగేంద్ర బాబు

ప్రజాశక్తి - పాలకోడేరు

ఉగాది పండుగను పురస్కరించుకుని కోరుకొల్లు గ్రామంలో విశేష సేవలందిస్తున్న మంతెన వెంకట ప్రహ్లాద రాజు ఛారిటబుల్ ట్రస్ట్ గ్రామస్తుల సౌకర్యార్థం ఉచిత తాగునీటి సరఫరా నిమిత్తం ట్యాంకర్‌ను గ్రామ పంచాయతీకి బహూకరించింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ మంతెన యోగేంద్ర కుమార్ (బాబు) మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి ఎద్దడి ప్రాంతాలు, పాఠశాలలకు, గ్రామ ప్రజల అవసరాలకు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వాటర్ ట్యాంకర్‌ను అందజేసినట్లు తెలిపారు. గ్రామ ఉపసర్పంచి సిహెచ్ ఎస్.రామాంజనేయరాజు (చంటరాజు), మాజీ సర్పంచి మంతెన లక్ష్మీనరసింహరాజు (పెదచంటి), పంచాయతీ కార్యదర్శి కె.సుజాత, పంచాయతీ వార్డు మెంబర్లు కె.భూలక్ష్మి, తాండ్ర ఆదినారాయణ ట్రస్ట్ సేవలను కొనియాడారు. గ్రామ ప్రముఖులు పెన్మత్స భీమరాజు, వైజి.రామారావు, ఎంటి.బంగారాజు, సన్నిధి కిరణ్, నడింపల్లి పృథ్వీరాజు, ఎం.పల్లపరాజు, పత్తి మహేష్, కేతలి వెంకటేశ్వరరావు, మాదాసి శివరామకృష్ణ, మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

బహూకరించిన వాటర్ ట్యాంకర్‌తో ట్రస్ట్ ఛైర్మన్ బాబు, గ్రామస్తులు

స్కూల్ అభివృద్ధికి నిధుల మంజూరు పట్ల హర్షం

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరు హైస్కూల్ అభివృద్ధికి నిధుల మంజూరు పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మొగల్తూరులోని పెనుమత్స రంగరాజన్ జట్టు ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల పూర్వ విద్యార్థి ప్రధానోపాధ్యాయులు వర్ధమాన రవిశంకర్ సర్కార్ అధ్యక్షతన పిఎంసి, ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. పెనుమత్స రంగరాజు దూర దృష్టితో సుమారు 70 సంవత్సరాల కిందట గ్రామస్తుల సహకారంతో పాఠశాలను నిర్మించారన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న పలువురు విభిన్న రంగాల్లో రాణిస్తున్నారన్నారు. గత నెల 28న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేషి నుండి సిబ్బందిని గ్రామాల్లో సమస్యలు తెలుసుకుని అభివృద్ధి చేసే నిమిత్తం ఇక్కడకు పంపించారన్నారు. దీనివల్ల పాఠశాల అభివృద్ధికి ప్రజల నుండి పలు వినతులు అందాయి. దీనిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిధులు మంజూరుకు కృషి చేశారని తెలిపారు. 24 గంటలు తిరగకుండా రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌తో మాట్లాడి పాఠశాల అభివృద్ధికి రూ.1.71 కోట్ల నిధులు మంజూరు చేయించారన్నారు. అదనపు తరగతుల నిర్మాణానికి రూ.31.06 లక్షలు, వంటగది నిర్మాణానికి రూ.25 లక్షలు, ఇండోర్ స్టేడియం పనులు పూర్తి చేసేందుకు రూ.30 లక్షలు, ఆట స్థలం అభివృద్ధికి రూ.59.50 లక్షలు, ప్రహరీ గోడ అభివృద్ధికి రూ.పది లక్షలు, సైకిల్ షెడ్ నిర్మాణానికి రూ.10 లక్షలు, అటల్ ల్యాబ్ నిర్మాణానికి రూ.5 లక్షలు నిమిత్తం నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాల ఛైర్మన్ కొల్లాటి విశాలాక్ష్మి, వైస్ ఛైర్మన్ గాది సత్తిబాబు, వైస్ ఎంపిపి కాయల సుబ్బారావు, పాడవల సత్యనారాయణ పాల్గొన్నారు.

శ్రీనివాస్ సేవలు ఆదర్శనీయం

ఉద్యోగ విరమణ సభలో

మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - పాలకొల్లు

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యపై పూర్తి అవగాహన ఉన్న ఉద్యోగి మండెల శ్రీనివాస్ నేడు ఉద్యోగ_విరమణ చేయడం తనకు వ్యక్తిగతంగా, అలాగే నియోజకవర్గానికి లోటు అని జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. పాలకొల్లు అడబాల గార్డెన్స్‌లో ఆర్‌డబ్ల్యుఎస్ ఉద్యోగి మండెల శ్రీనివాస్ ఉద్యోగ విరమణ సభలో మంత్రి సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏ గ్రామంలో తాగునీటి సమస్య ఉంది, ఏ గ్రామంలో పైప్‌లైన్ సమస్య ఉందో తనకు బాగా సలహాలు ఇచ్చేవారని మంత్రి కొనియాడారు. ఉద్యోగ విరమణ చేసినా ఆయన సేవలను వినియోగించుకుంటామని తెలిపారు. శ్రీనివాస్ చేసిన సేవలను నరసాపురం ఆర్‌డిఒ దాసిరాజు, మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్, జెడ్‌పిటిసి నడపన గోవిందరాజులు, ఆ శాఖ ఇఇ కృష్ణారెడ్డి కొనియాడారు. పలు శాఖల అధికారులు ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

రిటైర్డ్ హెచ్‌ఎం రామకృష్ణంరాజు మృతి

ప్రజాశక్తి - ఉండి

ఉండికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ముదునూరి రామకృష్ణంరాజు (86) సోమవారం ఉదయం మృతి చెందారు. ఇటీవల ప్రమాదం జరిగి శస్త్ర చికిత్స చేయించుకున్నా తిరిగి కోలుకోలేక పోయారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కోడలు మాజీ జెడ్‌పిటిసి పనిచేశారు. ఆయన సోదరుడు ముదునూరి శివరామరాజు జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత, ఉండి మెయిన్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి రిటైర్డ్ అయ్యారు. ఆయన మృతదేహానికి రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గాదిరాజు రంగరాజు పూల మాల వేసి నివాళులర్పించారు. జిల్లా సభ్యులు గాంధీబాబు రాజు, ముదునూరి గోపాలరాజు, మాసాబత్తుల రామకృష్ణారావు, అగ్నిహోత్రం ఫణి ప్రసాద్, ఆచారి, అప్పారావు నివాళులర్పించారు.

నాటిక పోటీల నిర్వహణ అభినందనీయం

తాడేపల్లిగూడెం: స్థానిక బివిఆర్ కళా కేంద్రంలో జాతీయ స్థాయి ఉగాది నాటిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రముఖ సర్జన్ డాక్టర్ ఉన్నమట్ల రాజేష్ నాటిక పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో 32 సంవత్సరాలుగా బుద్దాల రామారావు ఆధ్వర్యంలో నాటిక పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తొలిరోజు రెండు నాటికలను ప్రదర్శించారు. ఏలూరు హేలాపురి కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చింతల మల్లేశ్వరరావు రచించిన నాటికలో తండ్రీ కొడుకుల పాత్రలను పోటీపడి నటించారు. భార్యాభర్తల అనుబంధం, వివాహ వ్యవస్థ గొప్పతనం, భారతీయ వైవాహిక వ్యవస్థ వాటి గొప్పతనం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన అంశాన్ని 'సారీ రాంగ్ నంబర్' నాటికలో అద్భుతంగా ఆవిష్కరించారు. అనంతరం హైదరాబాద్ విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వేచ్ఛ నాటికను ప్రదర్శించారు. పిఎస్.నారాయణ మూల కథ ఆధారంగా పరమాత్ముని శివరాం నాటకీకరణతో బిఎం.రెడ్డి దర్శకత్వంలో ఈ నాటికను ప్రదర్శించారు. స్టాంప్స్ రిజిస్ట్రేషన్ డిఐజి డాక్టర్ లంకా వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది నటులు మార్కండేయ కళాపరిషత్ అధ్యక్షులు పడాల రవి తదితరులను బివిఆర్ కళా కేంద్రం ఉగాది విశిష్ట సేవా పురస్కారాన్ని ప్రదానం చేసి సత్కరించింది. ఈ సందర్భంగా జరిగిన సభలో పెద్ద తాడేపల్లి సర్పంచి పోతుల అన్నవరం ఆంగ్లో ఇండియన్ స్కూల్ వ్యవస్థాపకులు కొడాలి రమేష్ బాబు, దివ్య కళా కేంద్రం కార్యదర్శి టివిఎం కృష్ణారావు, పిటి వెంకన్న, కళా కేంద్రం ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ ఎన్‌వి.రమణారావు, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వక్తలు

నరేష్‌బాబుకు ఉగాది పురస్కారం

పాలకొల్లు : పాలకొల్లుకు చెందిన చవాకుల ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత చవాకుల వెంకట నరేష్‌బాబుకు ఉగాది పురస్కారం లభించింది. ఆయన సమాజానికి చేస్తున్న సేవలను గుర్తించి విశ్వవసు నామ సంవత్సర ఉగాది పురస్కారాన్ని శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో భీమవరంలోని భీమేశ్వరాలయంలో అందజేశారు. మాజీ ఎంపీ తోట సీతామహాలక్ష్మి, డాక్టర్ చీడే సత్యనారాయణ, కంతేటి వెంకట్ రాజు, చెరుకువాడ రంగసాయి పురస్కారం అందజేసి ఘన సత్కారం చేశారు.

సోఫా కంపెనీలో అగ్ని ప్రమాదం

కలప, మెటీరియల్ దగ్ధం

ఆస్తి నష్టం సుమారు రూ.30 లక్షల పైనే ఉండొచ్చని అంచనా

ప్రజాశక్తి - నరసాపురం

పట్టణంలోని 9వ వార్డు మోకా వారిపాలెంలోని కారిచర్ల శివ ప్రసాద్‌కు చెందిన సోఫా తయారీ కంపెనీలో సోమవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. క్షణాల్లో కంపెనీలోని మిషనరీ, మెటీరియల్, టేకు కలప అగ్నికి ఆహుతయ్యాయి. మంటలు సమీపంలోని భవనాల్లోకి వ్యాపించాయి. తయారీ కేంద్రానికి సమీపంలో మూడు అంతస్తుల పైభాగంలోకి మంటలు వ్యాపించడంతో ఆ ఇంటిలోని వస్తువులు బూడిదయ్యాయి. ప్రజలు భయంతో ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. పొగ వ్యాపించడంతో పరిసరాల్లో ఏం కనిపించని పరిస్థితి నెలకొంది. ఈ షాపులో పనిచేస్తున్న వాచ్‌మెన్‌కు స్వల్ప గాయాలు కావడంతో వైద్యం నిమిత్తం స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న ఫైర్ ఆఫీసర్ కె.భాస్కర్ రామం ఆధ్వర్యంలో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఆస్తి నష్టం సుమారు రూ.30 లక్షలపైనే ఉండొచ్చని అంచన వేశారు. సమాచారం తెలుసుకున్న ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రామరాజు ఘటనా స్థలానికి చేరుకుని సహాయ కార్యక్రమాలను పరివేక్షించారు. ప్రభుత్వ పరంగా అదుకుంటామని హామీ ఇచ్చారు.

మంటలను అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది

Public Notice
In The Court Of The Principal Senior Civil Judge, Eluru, W.G.Dt
O.S.No. 72/2024

Between:
Vadlapatla Vimala Devi ...Plaintiff
And
Nunna Srilakshmi & ors ...Defendants

Whereas, the plaintiff has filed suit for recovery of the amount due under the suit mortgage, whereas the Hon`ble Court ordered notice to you and posted the matter for your appearance. Therefore, you are called upon to appear before the Hon`ble Court on 04-04-25 at 10-30 A.M., else the matter will be decided in your absence.

PYDI VENKATA RAJU
Advocate, Eluru.
Eluru
Dt. 31-03-2025
Cell: 98851 99811

సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం పురపాలక సంఘం పరిధిలోని 35 వార్డుల నుంచి కాపు, బిసి, ఇబిసి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అర్జీదారులకు ఈనెల రెండు నుంచి 4వ తేదీ వరకూ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2న 1 నుంచి 10వ వార్డు వరకూ, 3న 11 నుంచి 20వ వార్డు వరకూ, 4న 21 నుంచి 35వ వార్డుల అర్జీదారులకు మున్సిపల్ కార్యాలయంలో మెప్మా భవనంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు నందు
ఐ.ఎ.నెం. 209/2024
ఓ.యస్.నెం. 160/2017

Between:
జుత్తిగ త్రిమూర్తులు ...పిటీషనర్/వాది
మరియు
శ్రీ రామాలయం టెంపుల్, వాకలగరువు, రిప్రజెంటెడ్ బై ట్రస్టీ పితాని వీరన్న వగైరా ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
టు రెస్పాండెంట్: 10. బొంతు లక్ష్మి దుర్గ, భర్త: శ్రీను, డోర్ నెం. 2-98, కంచుస్తంభం వారి పాలెం, దొడ్డిపట్ల శివారు, యలమంచిలి మండలం, పశ్చిమగోదావరి జిల్లా.

పై నెంబరు పిటిషన్ మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు వారి ఫైలులో O.S.No. 160/2017 దావాలో 4వ ప్రతివాది చనిపోయినందున వారికి వారసులను చేర్పించమని పిటిషన్ దాఖలు చేయుటలో జరిగిన ఆలస్యమును మన్నించి మిమ్ములను వారసులుగా చేర్పించ గలందులకు కోరుచు పై ఐ.ఎ.నెం. 209/2024 రున పై కోర్టు వారి ఎదుట సెక్షన్ 5 లిమిటేషన్ చట్టం ప్రకారం పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ నందు మీకు నోటీసులు ఎన్నిమార్లు పంపించిననూ మీరు తీసుకొనకుండ కాలయాపన చేయుచున్నందున, పై నెంబరు గ్రంధములో మీ పై పేపర్ ప్రకటన ద్వారా నోటీసు అమలు చేయుటకు కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసి యున్నారు. సదరు గ్రంధములో మీరు **ది. 04-04-2025 తేది ఉదయం 10:30 ని॥లకు** స్వయంగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలియజేసుకొనుటకు వాయిదా వేసినారు. కావున మీరు ఆ రోజున హాజరై అభ్యంతరములు తెలియజేసుకొవలెననిన్నీ లేనిచో సదరు పిటీషన్ మీ పరోక్షముగా తీర్మానించబడుని తెలియజేయడమైనది.

సరిపల్లి రామ సత్తయ్య
అడ్వకేట్, నర్సాపురం
నర్సాపురం
ది. 30-03-2025
సెల్: 98488 37555

ప్రకటన
మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P.No. 8/2025

Between:
శిరియాల సత్యనారాయణ ...పిటిషనర్
మరియు
1) యాతం సూర్య ఆదినారాయణ స్వామి
2) శ్రీమతి శిరిగినీడి జ్యోతి
3) ది.అఫిషియల్ రిసీవర్, పశ్చిమగోదావరి జిల్లా
...రెస్పాండెంట్లు

పై నెంబరు పిటిషన్, పిటిషనర్, రెస్పాండెంట్ల పైన కోర్టులో దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్ **ది. 21-04-2025వ తేదీన** వాయిదా అయివున్నది. సదరు విషయం రెస్పాండెంట్లకు మరియు యావత్తూ ప్రజానీకానికి తెలియ చేయడమైనది.

షెడ్యూల్:
పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, పాలకొల్లు సబ్ రిజిస్ట్రార్ లో చేరిన పాలకొల్లు పట్టణం, 14వ వార్డు, కటికలవారి వీధిలో, డోర్ నెం. 35-4-6, Asst No: 1079007628, RS No: 210, గల ఖాళీస్థలం 95 గజాలు ఈ క్రింది హద్దుల మధ్య:-
తూర్పు - తోట హేమ వెంకట సత్య సూర్య పద్మశ్రీ గారి స్థలం.
పడమర - వంగా రామ్‌ప్రసాద్ మరియు మార్తి కామేశ్వరరావు గారి ఆస్థి.
ఉత్తరం - జాయింటు గోడ మరియు కంచర్ల పురుషోత్తం గారి ఆస్థి
దక్షిణం - మున్సిపల్ రోడ్
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పి.డి.యస్.వి. బాలాజీ B.Com.,B.L.
శ్రీమతి యస్. జ్యోతి
అడ్వకేట్స్, పాలకొల్లు
పాలకొల్లు
ది.30-3-2025

ప్రకటన
మహారాజశ్రీ తణుకు 2వ అదనపు Ist Class మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 79/2022 in O.S.No. 210/2022

బిట్వీన్:-
వాది:- కైలా నరేష్
And
ప్రతివాదులు :-
1) పెనుమత్స రుక్మిణీ దేవి, W/o. (లేటు) వెంకట సత్య సన్యాసి బాబా రవికుమార్ వర్మ, 43 సం॥ హిందు, గృహిణి, D.No.2-115, ఓడూరు గ్రామము, పెనుమంట్ర మండలం, తణుకు JCJ.
2) పెనుమత్స వెంకట రామరాజన్ వర్మ, S/o. (లేటు) వెంకట సత్య సన్యాసి బాబా రవికుమార్ వర్మ, 36 సం॥ హిందు, ప్రైవేటు ఉద్యోగము, D.No. 2-115, ఓడూరు గ్రామము, పెనుమంట్ర మండలం, తణుకు JCJ.
3) కలిదిండి శ్రీ సూర్య సావిత్రి సుబద్రాదేవి, W/o. రామ సత్య సునీల్, D/o. (లేటు) వెంకట సత్య సన్యాసి బాబా రవికుమార్ వర్మ, D.No. 2-115, ఓడూరు గ్రామము, పెనుమంట్ర మండలం, తణుకు JCJ.

మీలో 1వ వారు (లేటు) వెంకట సత్య సన్యాసి బాబా రవికుమార్ వర్మ గార్కి భార్యగారునూ, 2.3 వార్లా కుమారులునూ అయి ఉన్నారు. (లేటు) వెంకట సత్య సన్యాసి బాబాగారు వారి జీవిత కాలములో ది. 29-03-2019 సం॥రం తేదీన వాది వద్ద ప్రాంశరీ నోటుపై తీసుకున్న రూ॥ 3,50,000/- బాకీ తీర్చకుండా చనిపోయినందున ఆయనకు వారసులు అయిన మీపై దావా ప్రోనోటు బాకీ రికవరీ నిమిత్తము దాఖలు చేసిన పై నెంబరు దావా నందు, మరియు దావా బాకీనకు హామీగా 1వ వారి భర్త 2,3 వార్ల తండ్రి గారి ద్వారా సంక్రమించిన ఆస్థిని తోడ జప్తు చేయించమని కోరుచూ దాఖలు చేసిన ఐ.ఎ.నెం. 79/22 పిటిషను నందు రెస్పాండెంట్లు/ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారానూ, పోస్ట్ ద్వారాను ఎన్నిసార్లు సమన్లు, నోటీసులు పంపిననూ అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా అమలు జరుగు నిమిత్తం **ది. 04-04-2025 సం॥రం తేదీనకు** వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// BY ORDER //
వి.ఎన్. శ్రీనివాసరెడ్డి
వాది తరుపు న్యాయవాది, తణుకు
తణుకు
తేది:31-03-2025
సెల్: 94410 35648